క్లుప్తంగా

మొక్కలు నాటిన మహిళలు



మొక్కలు నాటుతున్న స్వశక్తి మహిళలు

చొప్పదండి: పట్టణంలోని గుమ్లాపూర్‌లో ఎక్స్ రోడ్డులో వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలు మొక్కలు నాటారు. వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, శివాణి, అంజయ్య, అనిత, రీసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

చొప్పదండి: మండలంలోని మంగళపల్లి శివారులో బుధవారం 33/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేశ్ బాబు ప్రారంభించారు. అదనపు ఒత్తిడి పడకుండా ఉండేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని, రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ తిరుపతి, ఏఈ విద్యాసాగర్, మాజీ సర్పంచులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తొంటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు



ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

చొప్పదండి: వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ చొప్పదండిలోని గ్రామ దేవతలకు శివకేశవ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల, ఒగ్గు, బైండ్ల పూజారులతో కలిసి ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం వన భోజనాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బొడిగె శ్రీనివాస్ గౌడ్, అమరగొండ బీరయ్య, పిట్టల భూమయ్య, అమరగొండ శ్రీనివాస్, పెద్ది రవి, గసవేని కుమార్, చేపూరి శ్రీను, అమరగొండ సురేశ్, తిరుపతి, పెద్ది ఆశాలు, పిట్టల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలకలు అందజేత



పలకలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ గోపాల్‌రావుపేట ఆధ్వర్యంలో పలకలు, బలపాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలావరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి మోహన్, ప్రతినిధులు అంజియాదవ్, గోలి మధుసూదన్‌రెడ్డి, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, మూల అనంతరెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బుధవారం అబాది జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన చెన్నబోయిన బాబయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిని తిరుపతి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల తీర్చిదిద్దడంలో నిబద్ధతతో పని చేస్తారని, విద్యా రంగ సమస్యలపై ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్‌లో నాయకుడిగా అనే పోరాటాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేరుపుల బాలయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అవాల నరహరి, నాయకులు కొలా రాజమల్లు, గుంటి ఎల్లయ్య, మర్రి అవినాష్, ఐలయ్య, శ్రీరామంజనేయులు, శ్రీనివాస్, చంద్రశేఖర్, రవీందర్ వివిధ సంఘాల బాధ్యులు, బంధుమిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా జమ్మికుంట తహసీల్దార్ వెంకట్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి తహసీల్దార్ రాణి హనుమకొండకు బదిలీ అయ్యారు. ఇంచార్జి బాధ్యతలు వెంకట్‌రెడ్డికి అప్పగించారు.





తాగునీటి కోసం అవస్థలు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామం యాదవ కాలనీలో తాగునీటి బోరుబావి పనిచేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సమీపంలోని వ్యవసాయబావి వద్దకు నీటి కోసం క్యూ కడుతున్నారు. గ్రామంలో అక్కడక్కడ ఉన్న నాలుగు బోరుబావుల మోటార్లు తొలగించారు. కనీసం చేతిపంపులు పనిచేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా తాగునీటి సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సంపత్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.



ఫ్లై ఓవర్ పనులు పూర్తికాక పరేషాన్

శంకరపట్నం: మండలంలోని తాడికల్, కేశవపట్నం, మొలంగూర్‌క్రాస్, కొత్తగట్టులో ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు పూర్తి కాలేదు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో పాటు అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయి. పనులు పూర్తి చేస్తేనే ఇబ్బందులు తీరుతాయని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల గేటు ఊడిపోయి కిందపడింది. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా పాఠశాలకు రంగులు వేయడంతోపాటు వివిధ మరమ్మతు పనులు చేశారు. పాఠశాల గేటు ఊడిపోయిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోడవం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మీనారాయణ, ఎంఈవో, శంకరపట్నం, సెల్ నంబర్: 99121 27700

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మహిళలు విద్యావంతులు కావాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో పుల్లయ్య

ఇల్లందకుంట: మహిళా సంఘాల్లో సభ్యులు ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరి విద్యావంతులు కావాలని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా గ్రూపుల్లోని సభ్యులు అర్హతను బట్టి ఓపెన్ పది, ఇంటర్‌లో ప్రవేశాలు తీసుకునే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వర్ రావు ,ఎంఈఓ రాముల నాయక్ ఏపీఎం రమ, ఏపిఓ రవి, కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: ఆయా గ్రామాల్లో ఆసక్తి ఉన్న మహిళలతో టెన్త్, ఇంటర్ పరీక్షలు రాయించాలని ఎంపీడీవో యాదగిరి సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని హోటళ్లకు ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఏఎంసీ చైర్మన్ సుధాకర్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం కుమారస్వామి, ఏపీవో రాణి, సీసీలు వీవోఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు



సాక్షి స్పందన

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం ఆవరణ, ప్రధాన కూడలి పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉందని జూన్ 30న 'సాక్షి' లో కథనం ప్రచురితమైంది. కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం పంచాయతీ సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించారు.

ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ



మాట్లాడుతున్న ఉమాశ్రీ

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్, కొత్తగట్టు గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాలను కీటక జనిత వ్యాధి నివారణ అధికారి ఉమాశ్రీ తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. నీరు నిల్వ ఉంటే లార్వా పెరిగి డెంగీ బారినపడతారని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. వివిధ రికార్డులను పరిశీలించి ఎంపీవో ప్రభాకర్, వైద్యాధికారి శ్రావణ్, వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న తిరుమల

రామడుగు: మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, నాయకులు బొమ్మరవేని తిరుపతి, కోల రమేశ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, అనుపురం పర్శరాంగౌడ్, కర్ర శ్రీను, ఆసిఫ్, హన్మంతు, జవ్వాజీ అజయ్ పాల్గొన్నారు.

కేజీబీవీలో ఉచిత వైద్యశిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ తులసీదాస్

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపల్లి కేజీబీవీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తులసీదాస్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వివిధ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లావణ్య, సీహెచ్ శ్యామల, శ్రీనివాస్, రోజ,రాణి, కవిత, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియామకం



బొబ్బిలి స్వప్న

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి స్వప్నను యాదవ చైతన్య వేదిక మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్‌యాదవ్ ప్రకటనలో తెలిపారు. నియామకానికి సహకరించిన వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్‌యాదవ్, ఉపాధ్యక్షుడు పోచమల్లు, జిల్లా అధ్యక్షుడు గొర్ల కొంరయ్యకు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తానన్నారు.

మత్తు పదార్థాలు- అనర్థాలపై అవగాహన



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ పరిధి ఇందిరమ్మకాలనీలో బుధవారం సాయంత్రం ఎస్సై రాజు ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు-అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం డాగ్ స్క్వాడ్‌తో వివిధ షాపులను తనిఖీ చేశారు. డ్రగ్స్‌పై సమాచారం తెలిస్తే 8712670767 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

జమ్మికుంట: పట్టణంలో ఏఐఆర్‌ఆర్‌ఎఫ్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ రాజేశ్వర్ అధ్యక్షతన, హెల్ప్ ఇండియా సంస్థ సౌజన్యంతో సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఖాతాదారులు మొబైల్‌కు వచ్చే అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దని, సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతా వివరాలు చెబితే నష్టపోతారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యామ్, కార్యదర్శి మోయినొద్దీన్, ట్రెజరీ వెంకటస్వామి, ఖాదర్‌ఖాన్, శీలం మల్లేశం, సమ్మయ్య, పర్శరాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కేసు

జమ్మికుంట: బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై బాధితుల ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రామకృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం మున్సిపల్ పరిధి దుర్గాకాలనీలో నివాసం ఉంటున్న నరేడ్ల శ్రీనివాస్ ఎఫ్‌సీఐ గోదాంలో పని ముగించుకొని వస్తుండగా మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన అకుదారి రాజు జూన్ 17న అజాగ్రత్తగా బైక్‌ను నడుపుతూ ఢీకొట్టాడు. బాధితుడి భార్య నరేడ్ల రమాదేవి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వివరించారు.

దారి ఇలా.. వెళ్లేదెలా



వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే దారి చిరుజల్లులకే బురుదమయంగా మారుతోంది. కాలు తీసి కాలు వేయలేని దుస్థితి నెలకొనడంతో రైతులు, సబ్‌స్టేషన్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీ నుంచి సబ్‌స్టేషన్ వరకు సుమారు కిలోమీటర్ దూరం మట్టి రోడ్డు కావడంతో తేలికపాటి వర్షాలకు బురద పేరుకుపోవడంతో నడవలేని దుస్థితి. రోడ్డుపై మీటర్ లోతు గుంతలు ఏర్పడ్డాయి. సీసీరోడ్డు వేయాలని ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఇదే దారి మీదుగా హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి ప్రజలు వెళ్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని సీసీరోడ్డు వేయాలని కోరుతున్నారు.

హామీల అమలులో విఫలం

వీణవంక: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్, రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాట్లాడారు. రైతు భరోసా డబ్బులు వానాకాలంకు చెందినవే ఖాతాల్లో వేశారని, గత రెండు సీజన్ల డబ్బులు పూర్తి స్థాయిలో వేయలేదని మండిపడ్డారు. రెండు సీజన్ల డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపుతుందని రాబోయే రోజుల్లో రైతులే బుద్ధి చెబుతారని అన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల మీద తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



తెగిపడిన విద్యుత్ తీగలు

గంగాధర: గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఉన్న బస్టాండులో ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. డ్రైవర్‌తో పాటు స్థానికుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం ప్రకారం.. కోరుట్ల డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ వెళ్తోంది. మధురానగర్ బస్టాండులోకి వెళ్లి వస్తోంది. బయటకు వెళ్తుండగా విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. వైర్లు తెగి బస్సుమీద పడ్డాయి. స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో పాటు 34మంది ప్రయాణికులు ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

అస్వస్థతకు గురైన వృద్ధుడికి ఏఎన్‌ఎం చికిత్స



శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ బస్టాప్ వద్ద అస్వస్థతకు గురైన శనిగరపు ఓదయ్య(65)కు ఏఎన్‌ఎం స్వర్ణ ప్రథమ చికిత్స చేశారు. గ్రామానికి చెందిన ఓదయ్య బస్టాప్ వద్ద అస్వస్థతకు గురికాగా స్థానికులు 108, స్థానిక వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. ఏఎన్‌ఎం స్వర్ణ వృద్ధుడికి ఓఆర్‌ఎస్ తాగించడంతో కోలుకున్నాడు. వెంటనే కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన ఏఎన్‌ఎం స్వర్ణను గ్రామస్తులు, వైద్యాధికారి శ్రావణ్, అభినందించారు.



ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

జమ్మికుంట: పట్టణంలోని జ్యోష్నిక నాట్య కళాక్షేత్రం కూచిపూడి నాట్య కళాకారులు గురువు బాదెల స్వప్నలత ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి సేవలో భాగంగా బుధవారం చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. చిన్నారుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు అభినందించారు. అవకాశం కల్పించిన టీటీడీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

తండ్రి జ్ఞాపకార్థం బస్‌షెల్టర్ నిర్మాణం



బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: తండ్రి జ్ఞాపకార్థం ఓ ఎన్‌ఆర్‌ఐ ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించాడు. మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన కళ్లెం బాపురెడ్డి పదిహేనేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు పెద్దకుమారుడు రవీందర్‌రెడ్డి హైదరాబాద్‌లో, చిన్న కొడుకు శ్రీనివాస్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తండ్రి స్మారకార్థం శ్రీనివాస్‌రెడ్డి దాదాపు రూ.మూడు లక్షలతో బస్‌షెల్టర్‌ను నిర్మించి బుధవారం గ్రామ ప్రముఖులు, అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఓగులాపూర్ నుంచి దాదాపు రెండు కిలోమీటర్లు నడిచివచ్చి కొహెడ వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు వద్ద బస్సు, ఆటోల కోసం గంటల తరబడి ప్రజలు ఎండ, వర్షంలో వేచిచూసేవారు. మూడు నెలల వ్యవధిలో బస్‌షెల్టర్ పూర్తి చేసి ప్రారంభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి కె. నరేశ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎంద్ర అనిల్, నాయకులు లక్ష్మారెడ్డి, బద్దం నారాయణరెడ్డి, అనంతరెడ్డి, స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ కవ్వంపల్లి రవి, బోయిని కొంరయ్య, బండి కుమార్, రమణ, లక్ష్మణ్, లావణ్య, తేజ, పుష్ప పాల్గొన్నారు.

జ్యోతిష్మతిలో ఏఐ నైపుణ్య శిక్షణ



తిమ్మాపూర్: జ్యోతిష్మతి కళాశాలలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైందని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐసీటీ అకాడమీ సహకారంతో సీఎస్‌ఆర్ ఇండియా చొరవ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమం.. విద్యార్థులకు సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా కెరీర్ అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. విద్యార్థులను పరిశ్రమలోని ఆధునిక డిమాండ్లకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 15 రోజుల కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్(సీఎస్‌ఈ), కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్(సీఎస్‌ఎం), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగాల నుంచి 67 మంది విద్యార్థుల కోసం రూపొందించబడిందని అన్నారు. మొత్తం 100 గంటల శిక్షణలో 80 గంటలు సాంకేతిక నైపుణ్యాలు, 20 గంటలు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధిపై దృష్టి సారించాయి. ఈ కార్యక్రమం ఏఐ, మెషిన్ లెర్నింగ్(ఎంఎల్), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించింది. కార్యక్రమానికి ఐసీటీఈ అకాడమీ నుంచి మాస్టర్ ట్రైనర్, హైదరాబాద్‌కు చెందిన ఏఐ, ఎంఎల్, డేటా సైన్స్, సెక్యూరిటీ నిపుణుడు మధు సంజీవి హాజరై మాట్లాడారు. మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ టెక్నాలజీ, హ్యాండ్స్-ఆన్ క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులపై ఆయన నిర్వహించిన సెషన్లు విద్యార్థులకు రియల్-టైమ్ పరిశ్రమ అనుభవాన్ని అందించాయి. ఈ ఆచరణాత్మక శిక్షణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంతోపాటు వారు ఉద్యోగ మార్కెట్‌లో పోటీ పడే సామర్థ్యాన్ని పెంచింది.

సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి

సాంకేతిక శిక్షణతోపాటు కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. రెజ్యూమ్ రూపొందించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ సన్నద్ధత, కార్పొరేట్ సంసిద్ధత వంటి అంశాలపై 20 గంటల శిక్షణ అందించారు. తెలంగాణ ఐసీటీ అకాడమీ సీనియర్ టెక్నికల్ మేనేజర్ షేక్‌గౌస్ పాషా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బురా దినేశ్ ఈ శిక్షణను సమన్వయం చేసి విద్యార్థులకు వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించారు. కార్యదర్శి, కరస్పాండెంట్ సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.అనిల్‌కుమార్, డీన్ అకడమిక్స్ అండ్ ఆడిట్ డాక్టర్ కె.వైశాలి, హెచ్‌వోడీ సీఎస్‌ఈ డాక్టర్ ఆర్.జగదీశన్ పాల్గొన్నారు.